నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
27.02.2026

# మేయర్ మహంకాళి స్వామికి ఈదునూరి హరిప్రసాద్ అభినందనలు..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 26:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు నూతనంగా మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామికి పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ మద్దతుతో మేయర్ పదవిని చేపట్టిన మహంకాళి స్వామికి నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ, మేయర్ నాయకత్వంలో పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో 28వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు సాదుల శివ, బోరిగం శ్రీనివాస్, ఎండి ఇమ్రాన్, అగ్గు అజయ్, పాకాల నాగరాజు తదితరులు పాల్గొని మేయర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



# ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్

## - సీఎం కప్ విజేతలకు అభినందనలు

## - కామారెడ్డి కలెక్టరేట్‌లో అభినందన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్న ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలైన బిబిపేట మండల కరాటే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో మెరిసిన కరాటే విద్యార్థులు డాకూరి రోహిత్, మైనస్ 63 కేజీల విభాగంలో బ్రౌన్స్ పతకం, చిట్టబోయిన వంశీ , సిల్వర్ పతకం సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల అభివృద్ధికి, క్రీడలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎస్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ,పేదలకు మరింతగా సేవలు అందిస్తూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఫౌండేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విట్టర్, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పురా రవీందర్ రెడ్డి, మాందాపూర్ సర్పంచ్ హరీష్, కుమ్మరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

## - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, పిబ్రవరి 26 నీలగిరి వార్త :**

పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బషీరాబాద్ మండలంలో దాదాపు రూ.92 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారుబషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో రూ.11.20 లక్షలతో ప్రహరీ గోడ, రూ.10 లక్షలతో ,నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే మహిళా సమైక్య భవనంకు శంకుస్థాపన చేశారు. ఇస్మాయిల్ పూర్ గ్రామంలో (ఏకాంబరి దేవాలయం) రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు ,రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే మహిళా సమైక్య భవనంకు శంకుస్థాపన చేశారు. ఎక్మాయ్ గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు, రూ.10 లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్(డీఎమ్ ఎఫ్ టి ), రూ.10.15 లక్షలతో ప్రభుత్వ పాఠశాల పహారి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు బయ్యని సత్యనారాయణ రెడ్డి ,సర్పంచ్ లు సీమా సుల్తాన ఖలీద్, పుప్పలి శశికళ మధుసూదన్, నామ్య నాయక్, వెంకటేష్ మహారాజ్, ఏఎంసీ చైర్మన్ మాధవ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, రాకేష్ మహారాజ్, సుధాకర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, వివిధ గ్రామాల నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

# దుర్మార్గానికి పాల్పడ్డ డీఎస్పీ, సిఐ,ఎస్ఐ ముగ్గురిని డిస్మిస్ చేయాలి

**-పార్టీ పక్షాన ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తాం......**

**- మరియమ్మ లాకప్ డెత్ కేసులో బాధిత కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా నిలబడింది........- రాజేష్ కుటుంబానికి న్యాయం జరగకపోతే జాతీయస్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుడతాం......**

**- బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 26**

మునగాల:కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరగకపోతే జాతీయస్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుడతానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కోదాడ పట్టణంలో ఇటీవల లాకప్ డెత్ లో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, గాదారి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి తల్లి లలితమ్మను ఆయన పరామర్శించారు. రాజేష్ మృతికి కారకులైన పోలీసు యంత్రాంగంపై చర్యలు తీసుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిని ఎందుకు కాపాడుతున్నారో జవాబు చెప్పాలన్నారు. దుర్మార్గానికి ఒడిగట్టిన డిఎస్పి, సిఐ,ఎస్ఐ లను విధుల నుండి సస్పెండ్ చేయాలన్నారు. డీఎస్పీపై చర్యలు తీసుకోకుండా స్థానిక మంత్రి సివిల్ సప్లై శాఖలో పదోన్నతి కల్పించడం వెనకాల ఆంతర్యం ఏమిటి అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో లాక్ అప్ డెత్ లో మృతి చెందిన మరియమ్మ కేసులో పూర్తి న్యాయం చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాజేష్ కుటుంబాన్ని తీవ్ర అన్యాయానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పక్షాన బాధిత కుటుంబానికి ఐదు లక్షల సహాయాన్ని ప్రకటించారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కర్ల రాజేష్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాజేష్ కుటుంబానికి అండగా నిలుస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ప్రజా సంఘాలకు వివిధ రాజకీయ పక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రాజేష్ తల్లితో కలిసి రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కాగా కేటీఆర్ ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.



# తమిళ గాంధీ నల్లకన్ను గారి మరణం తీరనిలోటు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

## - సిపిఐ ఆధ్వర్యంలో నాయకుల ఘనంగా నివాళులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, 101 సంవత్సరాలు జీవించిన తమిళ గాంధీ నల్ల కన్ను మరణించడం తమిళ ప్రజలకే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ సిపిఐ కుత్బుల్లాపూర్ మండల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశానికి మండలం కార్యదర్శి కె స్వామి అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అవమానాలకు గురై తన 17వ ఎటలో సిపిఐ సభ్యత్వాన్ని తీసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేశారని దానికి గుర్తింపుగా తమిళనాడులో ప్రజలు వారిని తమిళ గాంధీ గా పిలుచుకుంటారని అన్నారు. అంతేకాకుండా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అందరూ నల్ల కన్ను గారిని ఎంతో గౌరవించేవారు అని, ముఖ్యంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని, అదేవిధంగా స్టాలిన్ నల్లకన్ను గారిని ముఖ్యమంత్రి అయ్యాక ఆశీర్వాదం తీసుకున్నారని ఇలా తమిళ ప్రజలు మొత్తం నల్ల కన్ను గారిని ఒక గొప్ప నాయకుడిగా భావించే వారిని కానీ వారు నేడు అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు, ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. జీవించి ఉన్నప్పుడే కాకుండా మరణించాక కూడా వారి మృతదేహాన్ని



వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసి ఇచ్చి మరణాంతరం కూడా ప్రజల కోసమే జీవించిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వారు నడిచిన మార్గంలో సిపిఐ కార్యకర్తలు నడిచి వారు కలలు కన్నా సమ సమాజం కొరకు పాటుపడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలిలు ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శులు వి హరినాథ్ రావు, డి రాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సమైక్య అధ్యక్షులు సంతోష్, సిపిఐ మండల నాయకులు నరసింహ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, భీమేష్, గుర్రప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయం ఆధ్వర్యంలో

## - మార్చి 2న గిరి ప్రదక్షిణ మహోత్సవ ఆహ్వానం.


**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందరాజస్వామి దేవాలయం ఆధ్వర్యంలో, కార్యనిర్వహణ అధికారి పాలక మండలి చైర్మన్ అనుమతులతో, అర్చక స్వాముల పర్యవేక్షణలో, శ్రీ గోవిందాద్రి సేవాదళ్ నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది.స్వామివారు శ్రీ భూనీలాదేవి సమేతుడై రథాన్ని అధిరోహించి గిరి ప్రదక్షిణలో పాల్గొంటారు.భక్తుల భజనలు, కోలాట నృత్యాలను తిలకిస్తూ స్వామివారు భక్తులను అనుగ్రహిస్తారు.గిరి ప్రాంత మహిళల కోలాట నృత్యాలు ఌఖజూచీ ప్రతినిధుల హరే రామహరే కృష్ణ సంకీర్తనల మధ్య వసంతోత్సవం వైభవంగా జరుగును.దేవస్థానం గోశాలలో ఉన్న కపిల గోవు కూడా గిరి ప్రదక్షిణలో పాల్గొనును."ఎక్కడ గానం, కీర్తన ఉంటుందో అక్కడ నేనున్నాను" అని శ్రీమన్నారాయణుని వాక్యప్రకారం, ఈ అపూర్వ ఆధ్యాత్మిక ఘట్టం నభూతో నభవిష్యత్ అన్న విధంగా భక్తిరసపూరితంగా నిర్వహించబడుతుంది.అందువల్ల భక్తులందరూ ఈ పవిత్ర ఆధ్యాత్మిక సదవకాశాన్ని వినియోగించుకొని స్వామి





వారి కృపకు పాత్రులు కావలసిందిగా మనఃపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

# కౌన్సిలర్ ల తో రోహిత్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి


కౌన్సిలర్ ల తో రోహిత్ రెడ్డి

**- భవిష్యత్తు మనదే, మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే.**

**- మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**

**తాండూరు, ఫిబ్రవరి 26 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని , మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరులోని క్యాంప్ కార్యాలయంలో పైలెట్ రోహిత్ రెడ్డి నూతనంగా గెలిచిన కౌన్సిలర్లు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులతో పాటు పార్టీ క్రియాశీలక నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై పోరాటం , పార్టీ పరంగా ముందుకు వెళ్లాల్సిన పలు అంశాలపై వారికి దేశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై చురుగ్గా స్పందించి ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు. ఫ్లోర్ లీడర్ దీపక్క నాయకత్వంలో కౌన్సిలర్లు ఐక్యంగా ఉండి కౌన్సిల్ లో ముందుకు వెళ్ళాలన్నారు. ఎమ్మెల్యే ఇస్తామన్న వార్డుకు 200 ఇండ్లు, పరిగి సభలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన తాండూరు మున్సిపాలిటీకి వేయి కోట్ల నిధుల కోసం పోరాటం చేయాలని సూచించారు. ప్రతిరోజు వార్డుల్లో పర్యటించి మార్నింగ్ వాక్ చేయాలని, వార్డుల్లో వీధి దీపాలు, మురుగు కాలువలు, ప్రతి ఇంటికి త్రాగు నీరు వంటి కనీస మౌళిక సదుపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వివరించారు. ఓడిపోయిన అభ్యర్థులు బాధపడకుండా గెలిచిన వారికి ధీటుగా పనిచేయాలన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా గట్టిపోటీ ఇచ్చి 12 వార్డుల్లో గెలిచి 5 వార్డుల్లో అతి తక్కువ మెజారిటీ తో ఓడిపోయాం,ఎవరూ అధైర్య పడకండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ మనం గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, శోభా రాణి సంజీవ్ రావు, ఇర్ఫాన్, ఆసిఫ్, వెంకట్ రెడ్డి, అనురాధ రవీందర్, సుమిత్ గౌడ్, సంతోష్ గౌడ్, బంటారం సుధాకర్, అనిల్ బౌండ్, గుండప్ప, ఎర్రం శ్రీధర్, సంజీవరావు, రుద్రు పాటిల్, ఎజాజ్, ఇంతియాజ్, వెంకట్ చారి, రజాక్, మధుగౌడ్, కరుణాకర్, అబ్రార్ లాల, టిప్పు, ఫైసల్ ఖాన్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా దీపా నర్సింలు

**- నియామక పత్రం అందజేసిన పైలెట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు, ఫిబ్రవరి 26 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా దీపా నర్సింలు ఎన్నికైయ్యారు. గురువారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, నూతన కౌన్సిలర్లు నాగలక్ష్మి అనంత్ రెడ్డి, బి అనిల్ కుమార్, ఎండి ఇర్షాద్, ఎండి జావిద్, పట్లోళ్ల దీప నర్సింలు, సురేష్ నాయక్, నవీన సంతోష్ గౌడ్, నసీరాబాను (ఎజాజ్), అవుసుల యోగానంద్, మహేశ్వరి, సుప్రీత కరుణాకర్ పాటిల్, రూప రుద్రు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.


దీపా నర్సింలు కు నియామక పత్రం అంద జెస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

## నేడే డయల్ యువర్ డిఎం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**



కుషాయిగూడ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఈ రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కుషాయిగూడ డిపో మేనేజర్ వి .వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు సూచనలు మరియు ఫిర్యాదులను మా దృష్టికి తీసుకురావాలనీ, అలాగే మా సేవలను అభివృద్ధి పరచుకునే అవకాశం కల్పించగలరని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబరు 9959226145 చేయగలరని కోరారు.

# శిశువు మృతి ఘటనపై మల్కాజ్గిరిలో ఆవేదన ర్యాలీ

**- సమగ్ర దర్యాప్తుతో న్యాయం చేయాలని డిమాండ్..**

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలో రెండు నెలల శిశువు మృతి చెందిన సంఘటనపై మల్కాజ్గిరిలో తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. బుధవారం రాత్రి బీసీ, ఎస్సీ కులాల నాయకులు బత్తిని నరసింహ గౌడ్, కాసర్ల నాగరాజు ఆధ్వర్యంలో అనుటిక్స్ చౌరస్తా నుండి మల్కాజ్గిరి చౌరస్తా వరకు కొవ్వొత్తులతో నిశ్శబ్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాతర సమయంలో గ్రామంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ఘర్షణకు దారితీసినట్లు తెలిపారు. ఆ సంఘటనలో పసిపాప ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఘటనపై వేగవంతమైన, పారదర్శక దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ పూర్తి చేసి నిందితులకు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరుణం గోపి,




టి.ఎన్. కృష్ణ, జీనుకుంట్ల రమేష్ గౌడ్, జీ.డి. బాలచందర్, జీ.డి. నవీన్ గౌడ్, పి. రామకృష్ణ, బక్క నాగరాజు, నర్సింగరావు, కె. సంపత్, గౌతం రాజు, పి. సత్యనారాయణ, ఎం. శ్రీనివాస్, నరహరి గౌడ్, వీరస్వామి, డి. రాజు, శ్రీనివాస్, దర్శనం తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో మౌలిక వసతుల బలోపేతం

**- రూ.30 లక్షల సీసీ రోడ్ పనులకు శ్రీకారం..**

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్‌లో లైఫ్ హాస్పిటల్ సమీపంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వై. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ప్రాంత ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలంలో రోడ్డు దెబ్బతినకుండా, నీటి నిల్వ సమస్యలు రాకుండా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, జాన్, కాశి రెడ్డి, వైబీఆర్‌కే ప్రసాద్, పద్మావతి, మల్లేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ తదితరులు హాజరయ్యారు.



## ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న

**- నవాబుపేట్ బిజెపి మండల నాయకులు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు లికొండా విశ్వేశ్వర్ రెడ్డి లి జన్మదిన సందర్భంగా నవాబ్ పేట్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, బాణా సంచాతో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది తదనంతరం మొయినాబాద్ లోని అంజనీ దేవి ఫంక్షన్ హాల్లో చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కే.ఎస్ రత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, తగనంతరం ప్రతి సంవత్సరానుసారంగా తన జన్మదిన సందర్భంగా ప్రతి గ్రామంలో ఒక పేద విద్యార్థికి పంపిణీ చేసే ఆర్థిక సహాయ చెక్కులను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రకాంత్, కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మౌనిక హంతకులను కఠినంగా శిక్షించాలి

**- జగద్గిరిగుట్ట లో కోవత్తుల ర్యాలీ.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**


నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర లో చాకలి కుటుంబానికి చెందిన వారు గుడిలో కి వచ్చి ఇచ్చిన డబ్బులకు రసీదు అడిగితే మమ్మలనే అడుగుతారా అని చెప్పి దాడి చేసి 2 నెలల పాపం మౌనిక మరణానికి కారణమయ్యారనిసిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు ,దానికి కారణమైన ముఖ్యమైన వారిని నేటి వరకు అరెస్ట్ చెయ్యకపోవడం దారుణమని అన్నారు. కుల దూరహంకారం తో రెచ్చిపోవడం అనగరికమని,రేవంత్ రెడ్డి బీసీ బంధువు అని చెప్పి ప్రగల్భాలు పల్కడం తప్ప నిజాం కాదని దానిని నిరూపించుకోవాలంటే వెంటనే అరెస్ట్ చేసి జైలు కు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం నాయకులు విట్టల్ నాయకత్వం వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సీనియర్ నాయకులు ఏసురత్నం,రజక సంఘం నాయకులు భాస్కర్,నాగరాజు, చంద్రిమౌళి,సత్యనారాయణ,రాజు,శ్రీనివాస్ సతీష్ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు లు పాల్గొన్నారు.




## వికారాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా కడియాల వేణుగోపాల్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ మున్సిపాలిటీ బి.ఆర్.ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా కడియాల వేణుగోపాల్: డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ లోని తన నివాసంలో కౌన్సిలర్లు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల తో సమావేశమైన వికారాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్.సమావేశంలో భాగంగా కౌన్సిలర్లు మరియు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులందరి అభిప్రాయం మేరకు వికారాబాద్ మున్సిపాలిటీ బి ఆర్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా లికడియాల వేణుగోపాల్ ని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.



## "నాగర్‌కర్నూల్ పసికందు మరణంపై బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ధ్వజం!"

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి రమేష్ ) కుత్బుల్లాపూర్**



నాగర్‌కర్నూల్ ఘటనలో రెండు నెలల పసికందు మరణం కేవలం కొందరు వ్యక్తులు చేసిన దాడి మాత్రమే కాదు అని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వైఫల్యం అని గుబ్బల లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మరి మల్లన్న జాతరలో జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ దాడికి పాల్పడ్డ ప్రధాన నిందితులు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారనే కారణంతోనే ప్రభుత్వం వారిని కాపాడటానికి ప్రయత్నిస్తోంది అని ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇంత దారుణం జరిగినా, ప్రభుత్వం మౌనంగా ఉండటం నిందితులకు వత్తాసు పలకడమే. పోలీసుల పక్షపాత వైఖరి: నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితులపైనే ఎదురు కేసులు పెట్టడం పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు బాధితులను వేధిస్తున్నారు అని ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని గుబ్బల లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పసిబిడ్డ ప్రాణం పోవడానికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని మరియు నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా జైలుకు పంపాలని. బాధిత కుటుంబానికి భారీ ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని గుబ్బల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.

## చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు**

**- పోతురాజు సుధీర్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని మొయినాబాద్ అంజనీ దేవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భారత వికలాంగులకు పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్. మంచి మనసు ఉన్న వ్యక్తి మన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన అన్ని పురస్కరించుకొని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు అదేవిధంగా వికలాంగుల పరిరక్షణకై ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేశారని మునుముందు ఎన్నో మంచి అవకాశాలు తీసుకువచ్చి అందరికీ అభివృద్ధి చెందే విధంగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడితో పాటు జానీ మహేష్ హరిజన బాలరాజు కావలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సహకారంతో పరీక్ష సామాగ్రి అందజేత

- చందంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత
- చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోలేమంటున్న 2016 - 17 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చదువుకున్న పాఠశాల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమని పాఠశాల తరగతి గదులు ఉపాధ్యాయుల బోధనలు తమ జీవితాలను ఉన్నతులుగా మార్చాయని 2016 -17 చందంపేట జడ్పీహెచ్ఎస్ ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు అన్నారు. గురువారం హైస్కూల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తమకు విద్య నేర్పిన పాఠశాల కోసం తోటి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశామని తెలిపారు. 2025 - 26 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించబోయే విద్యార్థులకు ప్రథమ బహుమతి 5 ,116, ద్వితీయ బహుమతి 3,116, ద్వితీయ బహుమతి 2,116, 2016-17 పూర్వ విద్యార్థుల బ్యాచ్ అందజేస్తుందని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు గౌతమ్ , సందీప్, ఆంజనేయులు ,నాగరాజు, లు పాల్గొన్నారు.



# 16వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

- వార్డుల పరిశుభ్రత తన ధ్యేయం - ప్రజల రుణం తీర్చుకుంటా
- ప్రభుత్వ ఆసుపత్రి వెనక కాలువలను శుభ్రం చేసిన కౌన్సిలర్

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజలు తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని వారి రుణం తీర్చుకోవడం కోసం తాను అనునిత్యం పనిచేయడంతో పాటు వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్ల నాయక్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వెనక మురికి కాలువలను కమిషనర్ పూర్ణచందర్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి తో ఉదయాన్నే కలిసి పరిశీలించి శుభ్ర పరచారు. ఈ కార్యక్రమంలో గుత్తి జవాన్ శరత్ లు ఉన్నారు.






# ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో సురక్షిత ప్రయాణం పై గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి, డిపో మేనేజర్ విజయకుమారి పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా డ్రైవింగ్ చేయాలని అన్నారు. ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా డ్రైవింగ్ లో జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని అన్నారు. మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, డ్రైవింగ్లో నిర్లక్ష్యం పనికిరాదని అన్నారు. డిఎం విజయ్ కుమారి మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్లకు ఎప్పటికప్పుడు డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తూ అప్రమత్తం చేస్తామని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు నిబంధనల మేరకే నడుచుకుంటారని, అదేవిధంగా అన్ని రకాల డ్రైవర్లు నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ డ్రైవర్లు, పలువురు ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కీర్తిశేషులు భీమా నాయక్ సేవలు చిరస్మనీయం





- తాండాల నుండి గిరిజనులను మేల్కొల్పిన భీమా నాయక్
- భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమైన వ్యక్తి
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

గిరిజనల ఐక్యత అభివృద్ధి కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన గిరిజన నాయకుడు కీర్తిశేషులు రామావత్ భీమా నాయక్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆయన 9వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బంజారా భవన్లో జరిగిన వర్ధంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి కుటుంబ సభ్యులు గిరిజన సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం ఓర్పు సహనం నిలువెల్లా నింపుకొని గిరిజన తండాల నుండి ఢిల్లీ వరకు వెళ్లడంతో పాటు గిరిజనుల యొక్క స్థితిగతులను చాటి చెబుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆయన సేవలు చిరస్మనీయమని దేవరకొండ నియోజకవర్గం గిరిజనులు ఎన్నటికీ మరిచిపోరని తెలిపారు. నేటి గిరిజన నాయకులు కీర్తిశేషులు రామావత్ భీమా నాయకును స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రమావత్ నారాయణ పెద్దగట్టు సర్పంచ్ పద్మా నారాయణ, నాయక్, కూతురు మంగమ్మ శంకర్ నాయక్ ,రాము నాయక్, దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అఖిలభారత బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, దరంసింగ్, గోపాల్ సింగ్ ,చందర్ నాయక్ కే పాండు నాయక్, ఆర్. పాండు నాయక్,లక్ప్తి నాయక్, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహాన్ ,పాపా నాయక్, బిక్కు నాయక్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ నాయక్ ,కౌన్సిలర్లు నేనావత్ సుకన్య సేవ్య నాయక్, కేతావత్ రూప్ల నాయక్, బాబు రామ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, జయప్రకాష్ నారాయణ, నాగేశ్వరరావు నాయక్, రామావత్ రవి నాయక్, లాలూ నాయక్, మీసేవ రమేష్.

# చిన్నారి కోసం మానవత్వం చాటుకున్న ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ

- చిన్నారి బ్రతకడం కోసం 38,500 ఆర్థిక సహాయం అందించిన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ

దేవరకొండ నీలగిరి వార్త

ఓ చిన్నారి నిండు ప్రాణం నిలబెట్టడం కోసం తెలుగు రాష్ట్రాలే కాక అనేక ప్రాంతాల నుండి తోచినంత ఆర్థిక సహాయం అందించి ప్రాణాన్ని బ్రతికించడం కోసం ప్రయత్నించారు. సోషల్ మీడియాలో వచ్చిన సమాచారాన్ని సేకరించి దేవరకొండ పట్టణానికి చెందిన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ సభ్యులంతా తోచినంత హార్దిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. 16 కోట్ల ఇంజక్షన్ కర్నూల్ జిల్లాలో పునర్విక కోసం కదం తొక్కిన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ కర్నూలు జిల్లాలోని వెల్దుర్తి కి చెందిన సురేష్ కుమార్ పుష్పవతి దంపతులకు పునర్విక శ్రీ జన్మించిన 11 నెలలకు స్పైనల్ మాస్క్యులర్ అరుదైన వ్యాధితో బాధపడుతూ ఆ పాపకు వ్యాధి నయం కావాలంటే 16 కోట్ల రూపాయల ఇంజక్షన్ అవసరమని డాక్టర్లు తెలపడంతో మన తెలుగు రాష్ట్రాలలో సోషల్ మీడియా కోడై కూర్చున్న తరుణంలో ఆ పాపకు సహాయం చేయాలనే ఉద్దేశంతో మేమున్నామని ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ ముందరికి వచ్చి గురువారం కర్నూలు జిల్లాలోని వెల్దుర్తికి గ్రామానికి వెళ్లి ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ సభ్యులు ఆ చిన్నారిని చూసి తల్లిదండ్రులకు ఆ చిన్నారి ఇంజక్షన్ కోసం మన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ 38500 ఆర్థిక సహాయం అందజేశారు.ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ చైర్మన్ పందిరి జ్యోతి వెంకన్న మాట్లాడుతూ మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రంలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక కు ఆర్థిక సహాయం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఇప్పటివరకు మన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఎంతోమంది చిన్నారులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు కరోనా సమయంలో ఆక్సిజన్ వెంటిలేషన్ మిషన్ తీసుకొచ్చి ఎంతోమందికి ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ సహాయపడిందని అదేవిధంగా ఇంకా ముందు ముందు ప్రతి



ఒక్కరి సహాయ సహకారాలతో ఇంకో ఎన్నో కార్యక్రమాలు చేయాలని మేము ముందుకు వచ్చామని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పందిరి జ్యోతి వెంకన్న కార్యదర్శి కొమ్మనేని ఆంజనేయులు యాదవ్ ఉపాధ్యక్షులు నీల సంజీవ్ కుమార్ ఆలంపల్లి పద్మ ముశిని అంజన్ దాచేపల్లి రమేష్ కల్పన తహసిల్దార్ అమిన్ సింగ్ రాజశేఖర్ దొడ్డి శారద రాపోలు మల్లిక ఆలంపల్లి దీపిక సముద్రాల రేణుక నీలిమ లెండల వినిలా సముద్రాల వేణు సత్య శ్రీ కుంచకూరి అశోక్ సంధ్యారాణి గుండా రాజారావు మరియు ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ సభ్యుల సహకారంతో చిన్నారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది.

# బచ్పన్ అండ్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ బచ్పన్ అండ్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో గురువారం గురువారం రోజున విద్యార్థులచే ఘనంగా పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లుగా. ఈ కార్యక్రమంలో సెంట్రల్ అండ్ స్టేట్ గవర్నమెంట్ మినిస్టర్స్ మరియు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, గవర్నర్, జిల్లా స్థాయి అధికారులు పాత్రలు ఎంతో ఘనంగా పోషించడం జరిగినట్లు పాఠశాల మేనేజ్మెంట్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య తెలిపారు.ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గా ఏ అర్షిత, ప్రైమ్ మినిస్టర్ గా సాయి అక్షర, అమ్ములు సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గా, సంజన సెంట్రల్ హోమ్ మినిస్టర్ గా, ఎస్ సహస్ర సెంట్రల్ హెల్త్ మినిస్టర్ గా, అయేషా చీఫ్ మినిస్టర్ గా, జుమీరియా గవర్నర్ గా, లాస్య హెల్త్ మినిస్టర్ గా, అనామిక ఎడ్యుకేషన్ మినిస్టర్ గా, సాహితి చందన స్టేట్ హోమ్ మినిస్టర్ గా, ఎస్డి జుబియా కలెక్టర్ గా, ఎండి జుబియా డీఈవోగా, ఇన్షిరా ఎమ్మెల్యే గా, షణ్ముఖ ప్రియ ఎంఈఓ గా, శ్రీకర్ రెడ్డి ఆర్డీవో గా, రిత్విక్ ఐటి మినిస్టర్ గా, శరణ్య ఫైనాన్స్ మినిస్టర్ గా, జస్వంత్ సాయి అకాడమిక్ డైరెక్టర్ గా, జువేరియా స్కూల్ చైర్మన్ గా, సుజన్ కుమార్ ప్రిన్సిపాల్ గా, మరియు 58 విద్యార్థులు ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా, డాన్స్ మాస్టర్ గా విధులు నిర్వహించినట్లు తెలిపారు. స్వపరిపాలన దినోత్సవం రోజున విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాఠశాలలో సందడి చేసినట్లుగా పిఎం అండ్ సెంట్రల్ మినిస్టర్ 30 కార్లతో భారీ కాన్వాయ్ తో గన్ మేన్స్ తో అత్యంత భరితంగా స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని కి రావడం జరిగింది. ఇటువంటి క కార్యక్రమం వలన విద్యార్థులలో కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెరుగుతాయని వారు భవిష్యత్తులో కూడా ఆ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్ష తపన వారిలో పెరుగుతుందని వారు తెలిపారు .

# దేవరకొండ అ స్పోర్ట్స్ అసోసియేషన్ మరియు మేరా భారత్ నల్గొండ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్

దేవరకొండ నీలగిరి వార్త

జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ స్థానిక దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు కబడ్డీ షటిల్ తగ్గాఫోర్ రన్నింగ్ క్రీడలను నిర్వహించుకోవడం జరిగినది. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ , అధ్యక్షులు ఎన్విటి మున్సిపల్ చైర్మన్ పున్నా శైలజ వెంకటేష్, అల్లంపల్లి నరసింహ క్రీడాకారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడుకోవాలని క్రీడాకారుల స్టేడియాలకై కృషి చేస్తానని అతి త్వరలో స్టేడియాలు నిర్మాణం చేపడతానని అన్నారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డీఎస్పీ శ్రీనివాస రావు అధ్యక్షుడు ఎన్విటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, మై భారత్ నల్గొండ జిల్లా అధికారి రాజేష్ సభ్యులతో కలిసి క్రీడాకారులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా ఉత్సాహంగా ఉంటారని వారి మేధస్సు షార్ప్ గా పని చేస్తుందని స్నేహభావంతో మెలుగుతారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎంతో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన క్రీడాస్థలాలు అవసరమని అన్నారు. అలాగే దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని క్రీడాకారులకు ఎంతో అండగా ఉంటున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్ రెడ్డి, రమేష్, మై భారత్ నల్గొండ స్టాప్ కొండల్, వంగూరు వెంకటేశ్వర్లు, కరాటే మాస్టర్ గోపి, వినోద్, రాధాకృష్ణ,పీఈటి లు రజిత,



మహేశ్వరి, అనూష, రామ్ చందర్, వెంకన్న, సంగీత, రాజు, రవి, కిరణ్, అశోక్, నిఖిల్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు. 1,కబడ్డీ బాయ్స్ మొదటి బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రెండవ బహుమతి మెటల్ డా స్కూల్ ,కబడ్డీ గర్ల్స్ మొదటి బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రెండవ బహుమతి గురుకుల పాఠశాల, షటిల్ గర్ల్స్ సీనియర్స్ ఎం నాగ సంధ్య, రెండవ బహుమతి స్వాతి, జూనియర్స్ సుమజా శ్రీ రెండవ బహుమతి సింధు,తగ్గ ఫర్ మొదటి బహుమతి గురుకుల పాఠశాల, రెండవ బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రన్నింగ్ ఎస్ ప్రత్యూష, రెండవ బహుమతి ఆర్ శిరీష గెలుపొందినారు.

# మంద కృష్ణన్న 100 రోజుల పోరాటం ఫలితం

## - కర్ల లలితమ్మ,కు ప్రభుత్వ ఉద్యోగం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 26**

మునగాల:కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ గురైన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, గత 100 రోజులుగా అనేక దశల వారీగా నడిపిన ఉద్యమ ఫలితంగా అలాగే రాజ్యాంగబద్ధంగా ఉన్న అనేక వ్యవస్థలను కదిలించిన ఫలితంగా కర్ల లలితమ్మ, కి ప్రభుత్వ లభించింది.గురువారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, మరియు ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ దయానందరాణి , తహసిల్దార్ వజిడ్ అలీ " కర్ల లలితమ్మ " గారికి ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు.కర్ల లలితమ్మ, కి షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖలో ఉద్యోగం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా కర్ల లలితమ్మ, ఎమ్మార్పీఎస్ అధినేత " మంద కృష్ణ మాదిగ " గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామకం పత్రం అందించిన ఆర్డీవో, ఎస్ సి డి డి, తహసిల్దార్ గార్లకు ధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలోడా.గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి,సూర్యాపేట జిల్లాఇన్చార్జిఏపూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్,ఎం.ఎస్.పి.రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్ , ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఎస్ ఎఫ్,జిల్లా మరియు మండల అధ్యక్షులు , పట్టణనాయకులు పాతకోట్ల నాగరాజు మాదిగ , బచ్చలకూరి ప్రసాద్ , సిద్దెల శ్రీను, లంజపల్లి శ్రీను, పిడమర్తి చిన్న వెంకట్రావు, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య, కొండపల్లి సూర్యప్రకాష్,ఆకారపు కొండలు, పందింటి నవీన్, యలమర్తి ఉపేందర్,కర్ల శివ,కర్ల ప్రేమ్,కర్ల కమల్, దాసరి రవి, కందుకూరి ఉపేందర్, రోహిత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన వికలాంగుల అందరికీ ఇండ్లు ఇస్తాం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

.హుజూర్ నగర్ పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు ఆకుల రాము ఆధ్వర్యంలో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ . వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు . 25 వార్డు కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి లను హుజూర్నగర్ పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించినారు ఈ సందర్భాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ అర్హులైన వికలాంగులందరికీ రామస్వామి గట్టు వద్ద ఇల్లు ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో పెద్దలు పొనుగుపాటి లక్ష్మణరావు నందిగామ పాపయ్య పట్టణ అధ్యక్షులు మన్యం వీరాంజనేయులు ఉపాధ్యక్షులు ఆసోదు శ్రీను వల్లెపు రామకృష్ణ గంపల కొండలు ఉత్పల వీరబాబు గుగ్గిళ్ళ సైదులు తదితర దివ్యాంగ సోదరులు పాల్గొన్నారు.







# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం

- నేడు కోదాడలో రాజేష్ డెడ్ బాడీకి రీ పోస్టుమార్టం.
- సంపూర్ణ న్యాయం సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుంది.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 26**

వివరణ :- ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, నేతృత్వంలో గత మూడు నెలలుగా రాజీలేని పోరాటం చేయడం వల్లనే కర్ల రాజేష్ లాకప్ డెత్ కారకులైన ఎస్ఐ, సిఐల మీద కేసు నమోదు కాబడిందని, అలాగే సీఐని సస్పెండ్ చేసి ఎస్ఐ ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడం జరిగిందని మరియు రాజేష్ కుటుంబానికి 4.12 లక్షల రూపాయల పరిహారం, ఇల్లు , ప్రభుత్వ ఉద్యోగం లభించాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ అన్నారు.కోదాడ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ " కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసును నీరుగార్చాలని , నిర్వీర్యం చేయాలని అనేక కుట్రలు కుతంత్రాలు జరిగాయని అన్నారు. అయినప్పటికీ ప్రతి కుట్రను ఛేదించి సమాజం ముందు అనేక సాక్షాదారాలను బయటపెట్టి కర్ల రాజేష్ కేసులో న్యాయం జరిగే విధంగా మందకృష్ణ మాదిగ పోరాటాన్ని ముందుకు నడిపించారని అన్నారు. ఈ పోరాట ఫలితంగానే జాతీయ ఎస్సీ కమిషన్ కేసును స్వీకరించిందని,విచారణ జరిపి తక్షణమే న్యాయం అందించాలని ప్రభుత్వాన్ని, పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించింది అని అన్నారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కూడా కేసు స్వీకరించి విచారణ చేస్తున్నాయని అన్నారు.న్యాయం ఎక్కడ దాగి ఉన్న వెతికి తీసుకురావాలనే సంకల్పంతో రాజ్యాంగబద్ధంగా ఉన్న అన్ని వ్యవస్థలను సంప్రదించి వాటిని కదిలించడం జరిగిందని అన్నారు. ఆ ప్రక్రియలోనే రేపు కర్ల రాజేష్ డెడ్ బాడీకి రీ పోస్టుమార్టం జరుగుతుందని అన్నారు.రేపు 27 వ తేదీన ఉదయం 10 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్ వైద్యులు రాజేష్ డెడ్ బాడీకి రీ పోస్టుమార్టం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ప్రక్రియను పరిశీలించడానికి మంద కృష్ణ మాదిగ కూడా వస్తున్నారని తెలిపారు. రీ పోస్టుమార్టం జరుగుతున్న నేపథ్యంలో తీవ్రమైన దుఃఖంలో ఉన్న కర్ల లలితమ్మ కుటుంబానికి అండగా ప్రతి ఒక్కరూ ఉండాలని పిలుపునిచ్చారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సైగా వ్యవరించిన సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలో సంపూర్ణమైన న్యాయం జరిగేంతవరకు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలోడా.గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జిఏపూరి





రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, మీఠా రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్ , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, ఎం.ఎస్.ఎఫ్.జిల్లా మరియు మండల అధ్యక్షులుపట్టణనాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,బచ్చలకూరి ప్రసాద్ , సిద్దెల శ్రీను, లంజపల్లి శ్రీను, పిడమర్తి చిన్న వెంకట్రావు, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య, కొండపల్లి సూర్యప్రకాష్, ఆకారపు కొండలు, పందింటి నవీన్, యలమర్తి ఉపేందర్, కర్ల శివ , కర్ల ప్రేమ్ , కర్ల కమల్, దాసరి రవి, కందుకూరి ఉపేందర్, రోహిత్ , అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

- నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, 40వ వార్డ్ కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షిరిడీ సాయినాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ కర్నాటి రవి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయం కమిటీ అధ్యక్షులు కర్నాటి రవికుమార్, సెక్రటరీ మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, తల్లాడ వెంకటేశ్వర్లు, వెంపటి ప్రభాకర్, మిరియాల సుధాకర్, గుండా సతీష్, బెలిదే శ్రీనివాస్, బొమ్మిడి శ్రీనివాస్, బొల్లెద్దు దశరథ, జగదీష్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, నరేష్ పిళ్లై, శ్రీరామ్ కృష్ణారావు, ఆలయ అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాదర శర్మ తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి రక్షించుకుందాం, వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం

- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- ప్రజాకవి జయరాజు,విజ్ఞాన దర్శిని వ్యవస్థాప అధ్యక్షులు రమేష్ పిలుపు

**నీలగిరివార్త: యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26**

యాదాద్రి భువనగిరి జిల్లా వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు,విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియజేసినారు.గురువారం ప్రకృతి రక్షించుకుందాం మనే నినాదంతో విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్,నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు,మేధావులు, అభ్యుదయవాదులు, రచయితలు,అంబేద్కర్ వాదులు,ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు,రమేష్ మాట్లాడుతూ సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈరోజు.రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు.యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు,భూమి, పకృతి,సంపద కుందే హక్కును రాజ్యాంగాన్ని కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి పెట్టడానికి మూఢత్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు.వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత



వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య,బర్రె సుదర్శన్,సామ మల్లారెడ్డి, శ్రీనివాస చారి,జిట్ట భాస్కర్ రెడ్డి,కొడారి వెంకటేష్,భాస్కర్ నాయక్,రాజేష్ నాయక్, కొండమడుగు నరసింహ,మాటూరు బాలరాజు,దాసరి పాండు, మాయ కృష్ణ,లావుడియా రాజు,బొల్లు యాదగిరి,గడ్డం వెంకటేష్, ఈర్ల పల్లి ముత్యాలు,వనం ఉపేందర్, గంధమల్ల మాతయ్య, సిహెచ్.లక్ష్మి,కొండమడుగు నాగమణి,రాహుల్, బాలయ్య,మల్లేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శస్త్ర చికిత్స విజయవంతం చేసిన మాతా శిశు వైద్యులు

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 26 నీలగిరివార్త:**

ముత్తారం మండలానికి చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపునొప్పి మరియు అధిక రక్తస్రావంతో బాధపడుతూ స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించింది. విషయం తెలుసుకున్న అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో ఆమెను పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.వైద్యుల పరిశీలనలో ఆమె గర్భకోశంలో సమస్య ఉన్నట్లు గుర్తించారు. అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాత శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించారు. రోగి 103 కిలోల బరువు కలిగి ఉండటం వల్ల ఇది అత్యంత క్లిష్టమైన (హై రిస్క్) ఆపరేషన్‌గా భావించారు. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ బి. శ్రీనివాస్‌ను హైదరాబాద్ నుండి పిలిపించి వైద్య బృందం సమన్వయంతో శస్త్రచికిత్స చేపట్టారు. వైద్యుల నైపుణ్యం, సమయోచిత నిర్ణయాలతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తైంది. ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రిలో క్లిష్ట శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని, ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. హై రిస్క్ ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందాన్ని, ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు, ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు నమ్మకంతో సేవలను వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.



# ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని సమ్మయ్య నగర్‌లో గురువారం ప్రారంభమైన 7 రోజుల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. సమాజ సేవా కార్యక్రమాలు, శ్రామదానం, పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు ఈ శిబిరంలో భాగంగా చేపట్టారు. శిబిరాన్ని కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శంకర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డాక్టర్ శ్రీదేవి శిబిర కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. 7 రోజుల పాటు పరిశుభ్రత డ్రైవ్, ఆరోగ్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక శిబిరంలో 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ప్రజలు విద్యార్థుల సేవా కార్యక్రమాలను అభినందించారు. శిబిరం ద్వారా సమ్మయ్య నగర్ పరిసరాల్లో పరిశుభ్రత, సామాజిక చైతన్యం పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ బాల నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా

- గురువారం మూల మంత్ర ఆహ్వానం

శ్రీ నారసింహ సుదర్శన ఆహ్వానం హంస వాహన సేవ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలలో గురువారం ఉదయం 6-00 సుప్రభాతం 7-00 గంటలకు నిత్య పూజ 8-00 గంటల నుండి మూల మంత్ర హవనం 10-00 గంటలకు శ్రీ నారసింహ సుదర్శన హవనం , స్వామి వారి హంసవాహన సేవ 12-00 గంటలకు తీర్థ ప్రసాద గోష్టి అన్న ప్రసాద వితరణ. సాయంత్రం 6-00 మూలమంత్ర హవనం స్వామి వారి హనుమత్ వాహన సేవ అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి. నేటి కార్య క్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు ఆలయం లోని సేవా సమితి సభ్యులు పాల్గొన్నారని ఆలయ ఈ ఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు పేర్కొన్నారు.





# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు

**నీలగిరి వార్త ఫిబ్రవరి 26, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణ పురం కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం సురక్షితమైన గృహంలో నివసించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారురాలు దాహు విజయను అభినందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో...జఖ్బూ రేవతి, ఫ్రీఖూ ముత్యాలరావు, హౌసింగ్ ఖఖు సబయ్ రామ్, ఘాూ సీతారామయ్య, ఘాఖు ఉదయ్ కుమార్, ఝచీఖజూ సబ్ ఇంజనీర్ మణిదీప్, మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ కుమార్, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఊసా అనిల్ కుమార్.



# రక్త గర్బ గణపతి దేవాలయంలో





- అంగరంగ వైభవంగా మరకత వారాహి, సుబ్రహ్మణ్యేశ్వర ప్రతిష్టాపన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వేద మంత్రోచ్చారణలు...అశేష భక్త జన వారాహి అమ్మ నామ స్మరణల నడుమ మరకత శ్రీ వారాహి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపన గురువారం శ్రీ రత్న గర్భ గణపతి దేవాలయంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వరంగల్ నగరం దయానంద కాలనీ లోని శ్రీ రత్న గర్భ గణపతి దేవాలయంలో ఆలయ అభివృధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కురవి రాజేశ్వర శర్మ, తాంద్ర నాగేంద్ర శర్మ, కాళేశ్వరం సుమన్ శర్మలు మూలమంత్ర హవనం, యంత్ర విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణాప్రతిష్ట, దృష్టి గుమ్మం,బలిహరణ, పూర్ణాహుతి చేసారు.. అశేష భక్తుల శ్రీ వారాహి అమ్మ నామ స్మరణల మధ్య మరకత శ్రీ వారాహి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట చేశారు. అలాగే ధ్వజ స్తంభ ప్రతిష్ట, ఆంజనేయ, నవగ్రహ పున: ప్రతిష్ట నివహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొడ్ల పోలయ్య, కార్యదర్శి ధనికుల రాంబాబు, కోశాధికారి కంతేటి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి ఎ. శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఎ. నరసింహారావు ఉప్పుల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శ్రీ వారాహి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లకు విశేష పూజలు అమ్మవారి ఆశీర్వాదం పొందారు.. అలాగే గౌతం నాయకు, అవినాష్ నాయకు, విజయ్ ఫణి రాజ్, పీసీసీ కార్యదర్శి మీశాల ప్రకాష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు లక్ష రూపాయల పైన అందచేసిన దాతలకు మహా ఆశీర్వాదం తో పాటు మరకత గణపతి నీ ఆలయ అభివృధి కమిటీ అందచేసింది. వరంగల్





నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# మాట తప్పని నేత.. మడమ తిప్పని నైజం: సొంత మేనిఫెస్టోను అమలు చేస్తున్న కౌన్సిలర్ శ్రీధర్ గుప్తా!

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

ఎన్నికల ముందు ఆకాశమే హద్దుగా హామీలు గుప్పించడం, గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం నేటి రాజకీయాల్లో పరిపాటిగా మారింది. కానీ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా మాత్రం ఇందుకు భిన్నమని నిరూపించుకుంటున్నారు. తన సొంత మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి మాటను తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తున్నారు.

అమ్మాయి పెళ్లికి ఆర్థిక సాయం.. హామీ నెరవేర్చిన వేళ! ఎన్నికల సమయంలో తన వార్డులో ఏ ఆడపిల్ల వివాహం జరిగినా ₹1,000 ఆర్థిక సాయం అందజేస్తానని శ్రీధర్ గుప్తా ప్రకటించారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ, గురువారం వార్డులోని ముశెట్టి నాగరాజ్ - అనిత దంపతుల కుమార్తె హర్షిత వివాహ వేడుకకు హాజరయ్యారు. సిద్ధి శ్రీధర్ గుప్తా - స్నేహ గుప్తా దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి, మేనిఫెస్టో ప్రకారం ₹1,000 నగదుతో పాటు చీర, సారెను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**ఆదర్శప్రాయమైన 'వ్యక్తిగత మేనిఫెస్టో':**

కేవలం పెళ్లిళ్లకు మాత్రమే కాకుండా, వార్డు ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రకటించిన మరిన్ని హామీలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి:

-ఆడపిల్ల జన్మిస్తే: ₹1,000 కానుక.
- అంత్యక్రియల సాయం: ఎవరైనా మరణిస్తే తక్షణ సాయంగా ₹10,000.
- ఉచిత వైద్యం: ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత ఆరోగ్య శిబిరాల ఏర్పాటు.
- వార్డు వసతులు: ప్రజల అవసరార్థం సొంతంగా 'బాడీ ఫ్రీజర్' ఏర్పాటు.
- అవినీతి రహిత పాలన: ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో రూపాయి అవినీతి లేకుండా సహకారం.



స్వతంత్రుడిగా గెలిచి.. సేవలో రారాజుగా నిలిచి! ప్రధాన పార్టీల అభ్యర్థులను కాదని, కేవలం ఆయన వ్యక్తిత్వం మరియు సంక్షేమ అజెండాను నమ్మి ప్రజలు ఆయనకు అఖండ విజయాన్ని అందించారు. ఇచ్చిన హామీలను వరుసగా నెరవేరుస్తున్న తీరు చూసి పట్టణ ప్రజలు "శభాష్ శ్రీధర్ గుప్తా" అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. నేటి తరం రాజకీయ నాయకులు శ్రీధర్ గుప్తాను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఖమ్మంలో దాతల భూములపై డేగకన్ను

- బడా బాబుల విలాసాల కోసమే పేదల ఇళ్ల కూల్చివేతలు!

- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**ఖమ్మం, బ్యూరో నీలగిరి వార్త ఫిబ్రవరి 26.**

రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు. దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. ఈ భూముల వెనుక ఉన్న చరిత్రను బీజేపీ నాయకులు మీడియాకు పూసగుచ్చినట్లు వివరించారు. 1954వ సంవత్సరంలో భూదాన ఉద్యమ స్ఫూర్తితో కల్వల రాజేశ్వరరావు అనే దాత పేదల నివాసాల కోసం సుమారు 62 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారని గుర్తుచేశారు. సర్వే నెంబర్లు 147, 148, 149 తదితర నెంబర్లలో ఉన్న ఈ భూములను అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం నుంచి మొదలుకొని, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు ఏ ఒక్కరూ పేదలకు పంచాలనే కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. దాతల ఆశయాలకు గండికొడుతూ, ఇప్పుడు ఆ భూములను ఆక్రమించి, పేదలను గెంటివేసి, బడా బాబుల విలాసాల కోసం ఖమ్మంలో 'జూబ్లీహిల్స్' తరహా కాలనీలను నిర్మించాలని మంత్రులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి మంత్రులు మూడు ప్రభుత్వాలు మారినా పదవుల్లో ఉంటూ పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆ లోటును పూడ్చుకునేందుకే ఇలాంటి భూముల అమ్మకాలకు తెరలేపిందని బీజేపీ నేతలు ఆరోపించారు. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ పన్నెండు నెలల కాలానికి సుమారు రూ. 2,30,000 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ. 1,40,000 కోట్లు మాత్రమే ఖజానాకు చేరిందని లెక్కలతో సహా వివరించారు. సుమారు 90 వేల కోట్ల రూపాయల రెవెన్యూ లోటులో ఉన్న ప్రభుత్వం, ఆ ఖాళీని భర్తీ చేసుకునేందుకు దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను సైతం అమ్ముకునే నీచమైన స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. పక్కా ఇళ్లు కట్టుకుని కోట్లు గడిస్తున్న కబ్జాదారులను వదిలేసి, పేదవాడి పూరిగుడిసెపై ప్రతాపం చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు మైనార్టీలను, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ముస్లింలు, పేదల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసే నాయకులు, నేడు అదే ముస్లిం, మైనార్టీ పేదలకు చెందిన ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత వారిని వీధిన పడేయడం దారుణమన్నారు. పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. చివరగా, ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు బీజేపీ నేతలు సవాల్ విసిరారు. దమ్ముంటే, ఏ పాపం ఎరుగని పేదల ఇళ్లు కూల్చడం ఆపి, 1954 నాటి 'పహాణీ' (భూ రికార్డులు) ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆ 62 ఎకరాల భూములు





ఎవరివి? ఎవరి కోసం ఇచ్చారో రికార్డులు బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. తక్షణమే ఈ కూల్చివేతలు ఆపి, నిరాశ్రయులైన పేదలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమం చేపడతామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మందడప సుబ్బారావు, నకిరికంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్,రవి రాథోడ్, రవి గౌడ్, శాసనాల సాయిరాం, మందా సరస్వతి, రుద్రగని మాధవ్, పిల్లల మరి వెంకట్, పాలెపు రాము, నలమాస్ శ్రీనివాస్, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 913 వరకు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా సహాయంతో మార్చి 9 నుండి 13 వరకు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, విభాగాధిపతి ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను గురువారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికత ఆధారిత బోధన పద్ధతులు నేటి నూతన విద్యా విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కాలానుగుణ మార్పులకు అనుగుణంగా ప్రతి అధ్యాపకుడు తన ప్రతిభను, బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ, అధ్యాపకుల వృత్తి నైపుణ్యాల పెంపు కోసం ఇటువంటి విస్తరణ కార్యక్రమాలు అత్యంత అవసరమని వివరించారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతర శిక్షణా కార్యక్రమాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఈ అధ్యాపక అభివృద్ధి



కార్యక్రమం ద్వారా నూతన విద్యా విధానంపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఆధునిక బోధనా పద్ధతులను అలవర్చుకునే అవకాశముంటుందని తెలిపారు. అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్రధారులని, వారికి సమకాలీన జ్ఞానం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో అన్ని సైన్స్ గ్రూపు, ఫార్మసీ అధ్యాపకులు పాల్గొనవచ్చు అని, ఈ ప్రోగ్రాం లో పాల్గొనే డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఓడి సీసీఈ వర్తిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులు, ఇతర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ ఎంతో అవసరం

- ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది.
- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేటి రోజులలో వ్యక్తి మంచిగా కనిపించినప్పటికీ తన శరీరంలో రోగాలు దాగి ఉంటున్నందున ప్రతి వ్యక్తి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు గాంధీ బొమ్మ కుమ్మరి సేవ సంఘంలో మెడికల్ క్యాంపు కంటిచూపుతో బాధపడుతున్న వారికి శరత్ మాక్సివి జన్ కంటి వైద్యశాల బిపి షుగర్ రోగాలు నిర్ధారించడానికి కేర్ డయాబెటిక్ సిబ్బందిచే పరీక్షలు నిర్వహించినందున అట్టి మెడికల్ క్యాంపును 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించి మాట్లాడినారు నేడు కంటిచూపుతో చాలామంది బాధపడుతున్నారని అలాగే బీపీ షుగర్ వ్యాధులు గుర్తించక అనేక రోగాలతో చాలామంది ప్రజలు బాధపడుతున్నారని అటువంటి వ్యక్తులు వెంటనే డాక్టర్లు సంప్రదించి వైద్యం పొందాలన్నారు మెడికల్ క్యాంపులో 85 మంది కంటి పరీక్ష చేసుకోక 18 మందిని తప్పనిసరిగా ఆపరేషన్ చేసుకోవాలని 110 మంది బిపి షుగర్ పరీక్షలు చేసుకున్న వారిలో 40 మంది వైద్యం పొందాలని రిపోర్ట్ వచ్చాయన్నారు ఈ మెడికల్ క్యాంపులో క్యాంపు కోఆర్డినేటర్ శ్రీ పెల్లి సాయి వినయ్, ఆప్త మెట్రిస్ట్ శివరాత్రి అశోక్ ఎడ్ల రాజు, సిబ్బంది సృజన,మోహన్, అక్షయ్ స్థానిక




నాయకులు ఆవునూరి రామ్మూర్తి, ఆవునూరి వీరేశం, ఆవు నూరి లింగమూర్తి, ఆవు నూరి భాస్కర్, ఆవు నూరి రాము, జవాన్ ఆదామ్ లు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు సూచించారు. మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్, గ్యాస్ స్టవ్ ను దాతలు అందించారు. ఈ మేరకు గురువారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాల బలోపేతం లో స్థానికులు భాగస్వామ్యుల కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నారని. అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల ఇలోపేతం కోసం ముందుకు వచ్చిన దాతలు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నెల్లూరి మోహన్రావు.. ఏటుకూరి చిన్న పుల్లయ్య లకు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ సైదులు, ఉప సర్పంచ్ మోహన్రావు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఇటిక్యాల సురేష్ కుమార్, నారాయణ, అంగన్వాడీ టీదర్ కుమార్, ఆయా భవాని, కార్యదర్శి కిశోర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు హీరో అడవి శేషు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు సాయంకాలం ప్రముఖ చిత్ర నటుడు అడవి శేష్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అడవి శేష్ కి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



## పరకాల వ్యవసాయ మార్కెట్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం పరకాల వ్యవసాయ మార్కెట్ యందు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి 5000 మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సి సి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. మార్కెట్ యార్డులో తాగునీటి సౌకర్యం కోసం ఆర్ఓ ప్లాంట్,గోదాం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టమన్నారు.




# ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన - జాతీయ సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక గ్లోబల్ నిర్మాణంలో సమకాలీన సమస్యలు" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ, మారుతున్న కాలానుగుణ పరిస్థితుల్లో వర్తక వ్యవహారాలు జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి విస్తరిస్తున్నాయని తెలిపారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో వ్యాపార రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నూతన వ్యూహాలు అవసరమని సూచించారు. వెస్ట్ బెంగాల్ వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ రాజేంద్ర నాయర్, విభాగ ఆచార్యులు వరలక్ష్మి, అమరవేణి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ప్రసంగిస్తూ, గ్లోబల్ ప్రపంచం రోజురోజుకు విస్తరిస్తోందని, విద్యార్థులు సమకాలీన పరిణామాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ, సమకాలీన గ్లోబల్ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు వ్యాపార రంగంలో నూతన ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ సదస్సు 150 పత్రాలు వచ్చాయని, విజయవంతానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో పర్వతు కనకయ్య ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేస్తోందని వారు పేర్కొంటు, లబ్ధిదారుడికి కొత్త పట్టు పట్టు వస్త్రాలు అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు...అనంతరం లబ్ధిదారుడి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యంతో భోజనం చేశారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,ఆరెకట్ల గురవయ్య, సర్పంచ్,ఉప సర్పంచ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా చిన్న నాయక్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, షేక్ లాలు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డలకు 'కళ్యాణ' కానుక

- యామిని కుటుంబానికి లబ్ధి
- చెక్కు పంపిణీ చేసిన తహసీల్దార్, సర్పంచ్

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న 'కళ్యాణ లక్ష్మి' పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

**భరోసా కల్పిస్తున్నాం**

ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఓ సి లు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- ఓ సి జె ఏ సి రాష్ట్ర నాయకులు తోట హరీష్...

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఓ సి లు హక్కుల సాధన కోసం కలిసి కట్టుగా ఐకమత్యం గా ఉద్యమించాలని వ్యాపారవేత్త, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,ఓ సి జే ఏ సి రాష్ట్ర నాయకులు తోట హరీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తాము ఓ సి ల హక్కుల కోసం ఇటీవల 23 న ఢిల్లీ లో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద జరిగిన ధర్నా లో పాల్గొన్నామని అన్నారు. దేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించాలని, దేశంలో 63 కోట్ల మంది ఓ సి లలో 80 శాతం మంది దిగువ మధ్యతరగతి లోనే బ్రతుకుతున్నారని వారందరికీ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సమన్యాయం కల్పించాలని అన్నారు. అన్నికులాలలో వెనుకబడిన వారు ఉన్నతవర్గాలు ఉన్నాయని ఇందుకు నేటి తరానికి అనుగుణంగా చట్టాల్లో మార్పు తేవాలని అన్నారు. ఓ సి లలో అనేకమంది పేదరికం లో బ్రతుకుతున్నారని వీరి హక్కుల కోసం ఈ డబ్ల్యూ ఎస్ విధానం ద్వారా రిజర్వేషన్ కల్పించాలని, క్రిమిలేయర్ విధానం అమలుచేయాలని 14 డిమాండ్ల తో కూడిన వినతి పత్రాలను ఎం పి లకు, ఎం ఎల్ ఏ లకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బా శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు,జిల్లా కోశాధికారి గందే శ్రీనివాస్ గుప్తా, దాచేపల్లి సీతారామ్,కృష్ణమూర్తి, సదాశివుడు, అల్లాడి వీరభద్రయ్య,దామోదర్ సురేష్, శివ తదితరులు పాలొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## కామారెడ్డి క్రెడాయ్ నూతన కార్యవర్గం ఎన్నిక: నూతన సభ్యులను ఘనంగా సత్కరించిన ఎర్రం విజయ్ గుప్తా

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా క్రెడాయ్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జిల్లా రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా నూతన నాయకత్వం బాధ్యతలను స్వీకరించింది.

**ఎన్నికైన నూతన బాధ్యులు:**

- అధ్యక్షుడు: కొత్తింటి శ్రీనివాస్ రెడ్డి– ప్రధాన కార్యదర్శి: లద్దూరి శ్రీనివాస్ యాదవ్
- ఉపాధ్యక్షుడు: మహమ్మద్ జమీల్ అహ్మద్– కోశాధికారి: కోవూరు బాలరాజ్

**ఘన సన్మానం:**

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్రముఖ యువ వ్యాపారవేత్త ఎర్రం విజయ్ గుప్తా ఘనంగా సన్మానం చేశారు. బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, కార్యదర్శులను స్వయంగా కలిసి, వారికి శాలువాలు కప్పి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్రం విజయ్ గుప్తా మాట్లాడుతూ.. కామారెడ్డి అభివృద్ధిలో క్రెడాయ్ పాత్ర కీలకమైనదని, నూతన కార్యవర్గం నేతృత్వంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కామారెడ్డి రియల్ ఎస్టేట్ రంగం మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు వ్యాపారవేత్తలు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



## బిఆర్ఎస్ కౌన్సిలర్లకు ఘనంగా సత్కారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ 7, 12, 17, 18, 27, 28, 31, 37, 45, 46, 47వ వార్డుల బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గా గెలుపొందిన 11 మంది కౌన్సిలర్లును గురువారం బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్ ల చేతులమీదుగా శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.



## పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసులు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశానుసారం సబ్-ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నంబర్ 1930, షిటీమ్స్, వివిధ సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షి టీమ్ నం 8712686094, అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, మంచి లక్ష్యంతో చదువుకోవాలని, ఏ చిన్న కేసు అయినా జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, శేషరావు, సాయిలు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గందె ప్రశాంత్ కుమార్, జ్యోత్స్న, శివకృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

### - శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ గారిని కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం అభినందనీయం : ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

ప్రజల సహకారంతోనే గ్రామ భద్రత బలోపేతం అవుతుందని ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ ,ఫరీద్‌పేట్ గ్రామంలో 24 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏఎస్పీ. నేరాల నియంత్రణలో 'మూడో కన్ను' కీలక పాత్ర.. అని పేర్కొన్నారు. గ్రామ భద్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం అభినందనీయమని కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి అన్నారు. మాచారెడ్డి మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామంలో గ్రామస్తులు మరియు గ్రామ పాలకవర్గం సంయుక్తంగా ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను బుధవారం ఆమె అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ వంద మంది పోలీసులతో సమానం: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల పనితీరుతో సమానమని,ఇది నిరంతరం నిఘా ఉంచే 'మూడో కన్ను' లాంటిదని ఆమె పేర్కొన్నారు. నేరస్తుల్లో భయం: కొత్త వ్యక్తుల కదలికలను గుర్తించడంలోనూ, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకోవడంలోనూ ఈ కెమెరా దృశ్యాలు బలమైన సాక్ష్యాలుగా మారుతాయని, తద్వారా నేరాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. రోడ్డు భద్రత (ూతీతీఱజవ చాశ్రీఱజవ): వాహనదారులు, ముఖ్యంగా యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోవద్దని హెచ్చరించారు. ఫరీద్‌పేట్ గ్రామస్తుల సామాజిక బాధ్యతను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఇతర గ్రామాలు కూడా ఫరీద్‌పేట్‌ను ఆదర్శంగా తీసుకొని తమ ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.





# భూమిని ఆక్రమించి,బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బూర్గుల్ గ్రామానికి చెందిన టేక్మాల్ మమత తన భర్త సుధాకర్ కు యాక్సిడెంట్ అయిందని వరుసకు చిన్నమ్మ సతేలీ సాయవ్వకు 7 గుంటల భూమిని కౌలుకు ఇచ్చినందుకు ఆ భూమి నాదేనని అంటుందని టేక్మాల్ మమత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా మహ్మద్ నగర్ మండలంలోని బుర్గుల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా టేక్మాల్ మమత మాట్లాడుతూ సర్వే నంబర్ 654/1/7 గల 7 గుంటల భూమి కలదని, అట్టి భూమిని నా భర్త సుధాకర్ కు యాక్సిడెంట్ కావడంతో సతేలీ సాయవ్వకు కౌలుకు ఇచ్చినందుకు మాభూమి వాళ్లదే అంటుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయం పైన ఈనెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, రికార్డుకు నేనే ఉన్నానని , ఇంతవరకు కూడా కొత్త పాసు బుక్కు ఇవ్వలేదని, అధికారులు ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను అన్నారు, నా భర్త సుధాకర్ మృతి చెందాడని నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, సాయవ్వ , వారి కూతురు దుర్గామణి, వారి అల్లుడు సాయిలు కలిసి నన్ను బెదిరిస్తున్నారని ఎవరికి చెప్పుకుంటావో



చెప్పుకోమంటున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను అన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### - ఎస్పీ రాజేష్ చంద్ర

పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్యభట్ట కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని గురువారం ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పరీక్షలు ముగిసే వరకు కేంద్రాల వద్ద 165 బీఎన్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల నుంచి 200 మీటర్ల లోపు అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయలన్నారు. పరీక్ష జరిగే ప్రాంతాలలో గుమిగూడవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సెకండ్ఇయర్ లో 145 మంది విద్యార్థుల గైర్హాజరు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించారు. జిల్లాలోని 37 పరీక్ష కేంద్రాలలో 7,878 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి రోజు 7,733 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 145 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు




అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసుల బందోబస్తు మధ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు, నాగారం ప్రాథమిక స్కూల్ లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ మరియు సర్పంచ్ నాందేవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ (ూవీఎ×) రఫీ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఇతర శాఖల్లో పనిచేస్తున్న పాత వీఆర్వోలకు సర్వీసు కలపాలి

### - పాత వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరడి శాంతయ్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పాత వీఆర్వోలకు గత సేవలను కలపాలని పాత వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరడి శాంతయ్య డిమాండ్ చేశారు. ఇటీవల పరీక్షల ద్వారా నియమించబడిన జేపీవోలకు సర్వీసు విలీనం చేసినట్లే పాత వీఆర్వోలకూ అదే విధానం అమలు చేయాలని కోరారు. పలువురు పాత వీఆర్వోలు ప్రస్తుతం వివిధ డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్నప్పటికీ, వారి పూర్వ సేవలను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో దీర్ఘకాలం సేవలందించిన అనుభవాన్ని గుర్తించి సీనియారిటీ, పదోన్నతులు, వేతన ప్రయోజనాల్లో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ తో పాటు ఇతర పార్టీల ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు శాంతయ్య తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం విజ్ఞప్తి చేశారు.

# భూ ఆక్రమణ గురైన స్థలాన్ని పరిశీలించిన మంత్రాలయం తాహసిల్దార్

- కమ్యూనిటీ హాల్ ను నిర్మించి ఇవ్వాలని ఎస్సీ కాలనీ వాసులు కోరడం జరిగింది...

**మంత్రాలయం, ఫిబ్రవరి 26**
**నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయంపై కొన్ని రోజుల క్రితం చిలకలడోన గ్రామ ఎస్సీ కాలనీ వాసులు కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ చేరుకొని గ్రామంలోనీ 4.ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ఆ భూమిని వెంటనే సర్వే చేయించి నిరుపేదలైన పేదలకు పంచి ఇవ్వాలని అలాగే కమ్యూనిటీ హాల్ ను నిర్మించి ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కలెక్టర్ వినతి పత్రం అందించడం జరిగింది.దీనికి స్పందిస్తూ మంత్రాలయం తాహసిల్దార్ తన బృందంతో చిలకలడోన గ్రామానికి చేరుకొని అక్కడ స్థలాన్ని పరిశీలిస్తుండగా ఆ కాలనీ వాసులు కొందరు అడ్డుపడగా మేడం గారు స్పందిస్తూ ప్రభుత్వ భూమిని సర్వే చేయించి అందరికీ తగు న్యాయం చేస్తామని వారు తెలిపారు.అంతలోనే కొంతమంది వ్యక్తులు వారిలో వారే గొడవ పడుతూ ఉదృత వాతావరణం నెలకొల్పారు. చిలకలడోన గ్రామంలోని ఒక నాయకుడు ఎస్సీ కాలనీ వాసులకు వారిలో వారికి చిచ్చు పెట్టడం వలనే ఈ ఉదృత వాతావరణం నెలకొందని ఎస్సీ కాలనీవాసులు చర్చించుకుంటున్నారు గుండు పోగులు నేపాల్ , రంగన్న,లు



మాట్లాడుతూ ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చిలకల డోన గ్రామంలో ఎలాంటి ఉద్ధృత వాతావరణం చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని వెంటనే సర్వే చేయించి తగు న్యాయం చేయాలని ఎస్సీ కాలనీవాసులు కోరుకుంటున్నానీ అన్నారు.

# కొవ్వూరు ఆర్డీవో గా రాజా రమేష్



కొవ్వూరు : కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా మాతంగి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. 2005 గ్రూప్ 2 అధికారి అయిన రాజా రమేష్ ప్రకాశం జిల్లా కొమరోలు గిద్దలూరు లో ఎమ్మార్వో గా పని చేశారు. ప్రస్తుతం రాజమండ్రి గెయిల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్నారు. బదిలీ పై వచ్చిన ఆయన గురువారం కొవ్వూరులో ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ప్రజలకు ఉన్న సమస్యలను నేరుగా తనను కలిసి, తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన రాణి సుస్మిత రిలీవ్ అయ్యి అమరావతిలో చీఫ్ సెక్రెటరీ కి సరెండర్ అయ్యారు.

# ఆహార భద్రత నాణ్యత పరిశుభ్రత పై సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : అధిక లాభాలను ఆశించకుండా స్వచ్ఛమైన నాణ్యమైన తినుబండారాలను విక్రయించే విధంగా హోటల్ యాజమాన్యులు తగిన భద్రత పరిశుభ్రత పాటించాలని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు గురువారం కొవ్వూరు పట్టణంలోని హోటల్ మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులతో పరిసరాల పరిశుభ్రత పెనుబండారాల నాణ్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హోటల్ మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో విక్రయించే తినుబండారాలకు ప్రజలు మక్కువ చూపిస్తారని వ్యాపారస్తులు వారి వ్యాపార నిర్వహణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రమైన నాణ్యమైన తినుబండారాలను అందించాలని అన్నారు. హోటల్ మరియు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు వంట చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, వంట చేసేవారు వస్తువులు అందించేవారు చేతులకు గ్లౌజులను ఏర్పాటు చేసుకొని తగిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు పట్టణంలో తినుబండారాల వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించడంతోపాటు మున్సిపాలిటీ ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొంది ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నారాయణ స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్

**కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం మూడు డాబాల వీధిలో నారాయణ స్కూల్ నందు బుధ గురు వారం జరిగిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం రాంబాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిల్లలుసెకండ్ టర్మ్ లో వారు






అన్ని సబ్జెక్టుల్లో నేర్చుకున్న రైటింగ్ రీడింగ్ అండ్ మాథ్స్ విత్ ప్రాజెక్టులతో పేరెంట్స్ కి వివరిస్తూ వారు నేర్చుకున్న స్కిల్స్ ను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క ప్రతిభా పాటవాలను చూసి ఆనంద భరితులయ్యారు ఈ విధమైన వినూత్న ప్రయోగాలతో నిరంతరం తమ పిల్లల సృజనాత్మకను పెంచే విధంగా ప్రోత్సహిస్తున్న నారాయణ మేనేజ్మెంట్ను అధ్యాపకులను తల్లిదండ్రులు కొనియాడారు కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన నారాయణ స్కూల్స్ పశ్చిమ గోదావరి జిల్లా ఏజిఎం రామిరెడ్డి స్టేట్ కోఆర్డినేటర్ వాణి రీజినల్ ఇంచార్జ్ బి సురేష్ ప్రిన్సిపల్ రాంబాబు జిల్లా కోఆర్డినేటర్ సాహిత్య పిల్లల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధ్యాయులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేణు ఏవో రాజేష్ అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోసియ్యా, మేమున్నాం అధికారులు భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**


తాళ్లపూడి మలకపల్లి గ్రామ వాసి సనమండ్ర పోసియ్య కు రాష్ట్ర ముఖమంత్రి పి.4 లో ఇచ్చిన హామీలను అన్నింటినీ, తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెరవేరుస్తామని డి.ఆర్.డి.ఏ, డ్వామా, హౌసింగ్, రెవెన్యు నాలుగు శాఖలను సమన్వయం చేసి తగిన విధంగా న్యాయం జరుగుతుందని మలకపల్లి గ్రామనికి వచ్చిన గృహ నిర్మాణ శాఖ పి.డి తెలిపారు. పత్రికల్లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి మలకపల్లి విచ్చేసి, గృహనిర్మాణానికి సంభందించి జరిగిన పనులు జరగాల్సిన పనులు అరా తీశారు. ఇంట్లో ప్లాస్టింగ్స్, టైల్స్, ఇంటి ముందు స్తలం పూడ్చివేత, బాత్ రూమ్ కు పై కప్పు, ఇతర పనులన్నీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. మొత్తం మీద 2లక్షల రూపాయల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వ్యాపారం నిమిత్తం ఎస్సి కార్పొరేషన్ ద్వారా షాప్ సిద్ధంగా ఉందని, సరుకు సిద్ధమగా ఉందని, రెవిన్యూ వారు స్థానం చూబితే అక్కడ షాప్ పెట్టకునే జీవిస్తానని పోసియ్య అధికారుల ముందే వెల్లడించారు. ఇల్లు పూర్తిచేసి నివాసం ఏర్పటు చేస్తే తనకు సమస్యల లేనట్లే అని పోసియ్య పేర్కొన్నారు. పిడి ఎం.బుజ్జి తో పాటు ఈ.ఈ వేణుగోపాల్ స్వామి, ఇంచార్జి ఏ.ఈ దాదా సాహెబ్, సిబ్బంది సుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తది తరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం కలిసి విజ్ఞప్తి చేసారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే 2027లో రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గతంలో ఇచ్చిన హామీ మేరకు కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 150 పడకల ఆసుపత్రి గా తీర్చిదిద్దాలని, నియోజకవర్గం లోని 5 ఎత్తి పోతల పథకాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.




# బుక్ కీపింగ్ మొబైల్ బుక్ కీపింగ్మీ ట్రైనింగ్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి

**నర్సాపురం ఫిబ్రవరి 26 నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి వర్యులు లోని స్వయం సహాయక సంఘాలు వాటి ఆర్థిక లావాదేవీలు మెప్మా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రియల్ టైమ్ అసిస్టెంట్ఆన్లైన్ యాప్ మనడబ్బులు మన లెక్కలు ( ఎం డి ఎం) మొబైల్ బుక్ కీపింగ్ ( ఎం.బి.కె 2.0) యాప్ ద్వారా ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు అందరికి అందుబాటులోకి తెచ్చుటకు నిర్ణయించారు 23-02-2026 వ. తేదీన విజయవాడ లో స్టేట్ లెవెల్ ట్రైనింగ్ నిర్వహించి అన్ని జిల్లాల నుండి జిల్లాకు ఇద్దరు మాస్టర్ బుక్ కీపర్స్ మరియు జిల్లా టి ఈ ఐబిలకు శిక్షణనిచ్చారు వీరు తమ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో పనిచేస్తున్న సి ఓ మరియు ఆర్ పి లకు ఎం బుక్ కీపింగ్ మరియు మనడబ్బులు మన లెక్కలు యాప్ పై శిక్షణ నివ్వవలసియున్నది.గౌరవ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇంచార్జ్ పశ్చిమ గోదావరి జిల్లా జి. హెప్సిబా మేడం నిర్ణయించిన విధముగా26-02-వ. తేదీ న నర్సాపురం పురపాలక సంఘం పరిధిలోని మెప్మా భాగము నందు ఈరోజు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా వారి ఆదేశాల మేరకు స్లం సమైక్యలు రిసోర్స్ పర్సన్ లకు స్వయం సహాయక సంఘాల మరియు స్లం సమైక్యల పుస్తక నిర్వహణ బుక్ కీపింగ్ మరియుంబక్ మొబైల్ బుక్ కీపింగ్మీ మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దీని కొరకు జిల్లా రిసోర్స్ పర్సన్ అయిన శ్రీమతి శైలుషా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యమానికి పశ్చిమ గోదావరి జిల్లా ఐబీ మోహన్ నర్సాపూర్ సి ఎం ఎం ఎన్ రత్నాకర్ సి ఓ కే. కృష్ణ ప్రసాద్ మరియు స్లం సమైక్యల రిసోర్స్ పర్సన్స్ ఈ బుక్ కీపింగ్ శిక్షణ కార్యక్రమం నకు హాజరైనారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ తో కూటమి ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి వర్గాలకు భరోసా

- వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందని ద్రాక్షగా ఉండేది- సంక్షేమం, అభివృద్ధి రెండింటిలోనూ కూటమి ప్రభుత్వం ముందుంది
- ఆలమూరులో చెక్కులు పంపిణీ చేసిన యువ నాయకులు బండారు సంజీవ్

**ఆలమూరు, ఫిబ్రవరి 26 నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని యువ నాయకులు బండారు సంజీవ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది అందని ద్రాక్షగా ఉండేదని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందడానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో ముందు ఎన్నడూ లేనంతగా రహదారులు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలానికి చెందిన మొత్తం 33 మందికి రూ.15,15,748ల విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఇందులో 32 రీయంబర్స్మెంట్ చెక్కులు కాగా ఒక ఎల్వోసి ఉంది.



# జనసేన క్రియాశీలసభ్యత్వం నమోదు ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు - కొవ్వూరు పట్టణం మండల వ్యాప్తంగా గురువారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో కొవ్వూరు మండల జనసేన మండల పార్టీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పార్టీ ఆశయాలు వివరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సుంకర సత్తిబాబు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం మార్చి 10 వరకు జరుగుతుందని గతంలో రు 500 ఉన్న సభ్యత్వం రుసుము కార్యకర్తల సౌకర్యార్థం ఈసారి రు 400 పెట్టారు అని ఈసారి సభ్యత్వాన్ని పార్టీ కోసం చేసే సేవల బట్టి మూడు విభాగాలుగా విభజించారని. ఉద్యమి, సాధక్, ప్రదాత సభ్యత్వాలుగా విభజించారని అన్నారు.



# ఆపదలను తొలగిస్తూ అభయాన్నిచ్చే దైవం ఆంజనేయస్వామి

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్) కుత్బుల్లాపూర్ :**

125 – గాజుల రామారం డివిజన్ పి.పి.నగర్ లో నూతనంగా నిర్మించిన సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలను తొలగిస్తూ అభయానిచ్చే దైవం ఆంజనేయస్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలన్నారు. దేవాలయ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడానికి కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులకు నా అభినందనలు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, పి.శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, వివేక్, వెంకట్ రెడ్డి, భీమేశ్వర్ రావు, బాబా, నాయుడుస్ శ్రవణ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, ఆంజనేయులు, బోయిని మహేష్, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దండుగుల నవీన్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవారి "పంచదశ" (15వ) వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలను తొలగిస్తూ కొలిచిన వారి కొంగు బంగారం గా నిలుస్తున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి రామాచారి, సభ్యులు ఎస్.వెంకటేశం, కొండా మురళి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, విజయ్ హరీష్, బాల మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# మూడు లక్షల రూపాయల ప్రపోజల్ ఎల్ ఓ సి అందజేసిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**






VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2282/CMRF-LOC/2026, Dated:25-02-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI GADDAM PRASAD KUMAR, Hon'ble HON'BLE SPEAKER, dt.:23-02-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of DAGGULA NARAYANA GOUD, S/O SAYANNA GOUD, H.NO.2-29,MADIREDDIPALLY,, VIKARABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**3,00,000/-(Rupees Three Lakh Only)** to undergo deb to rca.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI GADDAM PRASAD KUMAR,
Hon'ble HON'BLE SPEAKER
Copy to:
DAGGULA NARAYANA GOUD,
S/O SAYANNA GOUD,
H.NO.2-29,MADIREDDIPALLY,, VIKARABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

నవాబు పేట మండలం మాదిరెడ్డి పల్లీ గ్రామానికి చెందిన దగ్గుల నారాయణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్సకు వైద్య సహాయం కోసం చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ ను సంప్రదించగా వారు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మూడు లక్షల రూపాయల ప్రపోజల్ ఎల్ఓసి నీ మంజూరు చేశారు.సంబంధిత ప్రపోజల్ ఎల్ ఓ సి ని గురు వారం భీమ్ భరత్ నివాసంలో వారికి అందచేశారు.మంచి వైద్యం అంది, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వికసిత్ భారత్ 2026 పోస్టర్ రిలీజ్ చేసిన సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్

**కరీంనగర్ ప్రజాసాక్షి**

వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ని సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ : లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ" అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ ,ఇంగ్లీష్ ,తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ గారు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం వెంకట రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు. విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ శ్రీ పి.నితిన్ పాఠక్, టి. రాజయ్య, వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్ ,డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు ,రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# స్వామివారి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్ ను ఆహ్వానించిన ఆలయ అసిస్టెంట్ కమిషనర్

**గంపలగూడెం ,,ప్రజాసాక్షి**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు 28-2-2026 తేదీ నుండి 5 -3-2026 వరకు జరగనున్న సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్స వాన్ని, బ్రహ్మోత్సవాల ను దర్శించవలసిందిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా వారిని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చాలని సూచించారు.



# పట్టపగలే ఇసుక దందా

## - అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందా?

## - ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు


**నీలగిరి వార్త ఫిబ్రవరి 26, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, మోరంపల్లిబంజర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. తాజాగా మోరంపల్లిబంజర్ గ్రామంలో పట్టపగలే బహిరంగంగా జరుగుతున్న ఇసుక లోడింగ్ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.కిన్నెరసాని వాగు నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను తరలించి మోరంపల్లిబంజర్ గ్రామ పరిసరాల్లో నిల్వ చేస్తున్నారు.అలా నిల్వ చేసిన ఇసుకను ఎవరికీ భయం లేకుండా, పట్టపగలే జేసీబీ సహాయంతో భారీ లారీలకు లోడింగ్ చేస్తున్నారు. గ్రామంలోని ఒక ఫంక్షన్ హాల్ పక్కనే ఈ అక్రమ తతంగం సాగుతుండటం గమనార్హం.సాధారణంగా ఇలాంటి కార్యకలాపాలు రహస్యంగా జరగాలి. కానీ, ప్రధాన రహదారికి చేరువలో,అందరూ చూస్తుండగానే భారీ యంత్రాలతో ఇసుకను లోడ్ చేస్తుండటం చూస్తుంటే అధికారుల అండదండలు ఉన్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నా మైనింగ్ లేదా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా, రాయల్టీ చెల్లించకుండా తరలిస్తున్న ఈ ఇసుక వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పగలు లోడింగ్ చేసి రాత్రికి రాత్రే వీటిని ఇతర ప్రాంతాలకు లేదా పొరుగు జిల్లాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.నిరంతరం జరుగుతున్న ఈ అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ జరపాలని, జేసీబీలను, లారీలను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మోరంపల్లిబంజర్ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# యాప్ తో రైతన్నలకు తప్పని యూరియా తిప్పల

**చిట్యాల ఫిబ్రవరి 26 ప్రజాసాక్షి న్యూస్**



చిట్యాల మండలంలో కొన్ని ఎరువు దుకాణాల యజమానులు యూరియా యాప్ ను అదునుగా చేసుకుని యాసంగిలో వ్యవసాయ చేయని రైతులను మచ్చిక చేసుకుని వారిని ఓటిపి చెప్పమని యూరియా బస్తాలను యాప్ లో బుక్ చేసుకుంటూ స్మార్ట్ ఫోన్ లేని రైతులకు అలాగే కౌలు రైతులకు ఒక్కొక్క బస్తా పై 50 నుండి 80 రూపాయలు అదనంగా వసూలు చేసి దండుకుంటున్నారు చేసేది ఏమీ లేక పంటను రక్షించుకోవడం కోసం కౌలు రైతులు బుక్ చేయడానికి వీలు లేని రైతులు తప్పడం లేదని బస్తాను 350 నుండి 380 వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఈ యాప్ తొలగించి పాత పద్ధతిలోనే యూరియాను రైతులకు అందించాలని రైతులు వేడుకుంటున్నారు బస్తాలు షాపుకు చేరుకున్న కొద్ది సమయంలోనే యాప్ లో జీరో కనిపిస్తున్నాయి స్మార్ట్ ఫోన్ లేని రైతులు స్మార్ట్ ఫోన్ ఉన్న రైతుల వద్దకు చేరుకొని బుక్ చేసుకునే లోపే బస్తాలు అయిపోతున్నాయని గోడు వెళ్ళబుచ్చుకుంటున్నారు వ్యవసాయ శాఖ అధికారులు షాప్ లపై తనిఖీలు చేసి అదనంగా వసూలు చేసే షాపులపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుకుంటున్నారు అలాగే వ్యవసాయం చేసే రైతులందరికీ యూరియా అందే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటున్నారు అవసరం లేకున్నా కొంతమంది రైతులు యూరియా బస్తాలు బుక్ చేసుకొని నిల్వ చేసుకుంటూ అవసరమున్న రైతులకు అదనంగా డబ్బులు ఇస్తే రైతన్నలకు యూరియా ఇస్తున్నట్టు రైతులు అంటున్నారు ఈ యాప్ తొలగించి వ్యవసాయం చేసే రైతులకు యూరియా అందించాలని రైతులు వేడుకుంటున్నారు

# ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి

## - ఎమ్మెల్యే జిఎంఆర్

### పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ప్రారంభం

### 8 వేల మంది విద్యార్థులకు సొంత నిధులచే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు.. పరీక్షా సామాగ్రి పంపిణీ..

**పటాన్చెరు /నీలగిరి వార్త**

ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్చెరు, జెపి కాలనీ డివిజన్లతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు.










# ఒక్కటైన విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని ఒజ మెమెంటోస్ (ఎకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు.విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.

# పర్సనల్ లైఫ్‌లోనూ కియారా సక్సెస్



సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది. అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది.కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది.కియారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది. షేర్షా సినిమా షూటింగ్ టైమ్‌లో వీరి మధ్య ప్రేమ చిగురించింది. ఇప్పుడు వీరిద్దరికి కుమార్తె పుట్టింది. ప్రస్తుతం కియారా ఫ్యామిలీ బాంద్రాలో నివసిస్తోంది. ఈమె తన పర్సనల్ లైఫ్ అప్‌డేట్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది.




# హుక్ స్టెప్ ను కాపీ చేశారా?

నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్స్లు స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.



# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..

పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు.ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.



# అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది

రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రిటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.